అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం..

వర్ధన్నపేట, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. వర్ధన్నపేట పట్టణంతో పాటు గ్రామాల్లో వంద ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని, బూత్‌ల వారీగా బాధ్యులను ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆధ్వర్యంలో నియమించారు. వారితో పాటుగా మండల కమిటీల బాధ్యుల ఆధ్వర్యంలో గ్రామాలు, వార్డుల వారీగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగానే వర్ధన్నపేట పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ తుమ్మల రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి పార్టీ ముద్రించిన కరపత్రాన్ని ప్రజలకు అందిస్తూ సీఎం కేసీఆర్ ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. అలాగే వర్ధన్నపేట గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి, ఎమ్మెల్యే రమేశ్ ఏవిధంగా అభివృద్ధి చేశారనే విషయాన్ని వివరించారు. వర్ధన్నపేట పట్టణంలో నిర్వహించనున్న అభివృద్ధి పనులను వివరిస్తూ కుటుంబాల వారీగా అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి ఎమ్మెల్యే రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ బాధ్యులు కే సంపత్, కే శ్రీనివాస్, హనుమకొండ సుధాకర్, కంజర్ల మహేశ్, ఎర్ర శ్రవన్‌కుమార్, యాకాంతం, భాస్కర్, సాంబయ్య, కే భాస్కర్, రమేశ్, అశోక్, కుమారస్వామి, చైతన్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : 10వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

హసన్‌పర్తి : మునిపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నియోజకవర్గ ప్రజలు అరూరి రమేశ్ వెంటే..

హసన్‌పర్తి : గ్రేటర్ 65 డివిజన్ పరిధిలోని మునిపల్లిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలుపుకోసం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నద్దునూరి కరుణాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ గుగులోత్ దివ్యారాణీరాజునాయక్, డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యనే ఉండి వారి కష్టసుఖాల్లో పంచుకుని, నియోజకవర్గంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేసే నాయకున్ని గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ మేదర దేవేంద్ర, స్వరూప, విక్రం, శోభ, ఎల్లమ్మ, నవీన్‌కుమార్, ఐలక్క, ఖరీం, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాన్ని ఆవిష్కరింస్తున్న నాయకులు

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

హసన్‌పర్తి, అక్టోబర్ 20: గ్రేటర్ 65 డివిజన్ పరిధిలోని దేవన్నపేటలో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం గ్రామ అధ్యక్షుడు పొలెపెల్లి రాజు (మైఖేల్) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ఇన్‌చార్జి కరుణాకర్ హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నిల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం ప్రతి ఒక్కరూ పని చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, పాక్స్ డైరెక్టర్ విజేందర్, మాజీ ఎంపీటీసీ మార్త మాజీ సర్పంచ్ రవి, సూరం వాసుదేవరెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక చేయూత

శృతికి ఆర్థిక సాయం అందజేస్తున్న సింగరేణి ఉద్యోగులు

వర్ధన్నపేట, అక్టోబర్ 20 : ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థికి ఖమ్మం సింగరేణి ఉద్యోగులు, అధికారులు చేయూత నిచ్చారు. వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన గడ్డం శృతి ఖమ్మం జిల్లాలోని మమతా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కాగా, కుటుంబానికి అండగా ఉండాల్సిన తండ్రి గడ్డం కుమారస్వామి చిన్నతనంలోనే మృతి చెందడంతో తల్లి సుజాత కూలీ పనులు చేస్తూ కూతురు శృతి, కుమారుడు అజయ్‌ని చదివిస్తున్నది. చదువులో ఎంతో ముందుండే శృతి కష్టపడి ఇంటర్ పూర్తి చేసిన తర్వాత ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించింది. దీంతో రెండేళ్ల క్రితం ఖమ్మం జిల్లాలోని మమతా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. మొదటి సంవత్సరం కళాశాల ఫీజును తల్లి సహకారంతో చెల్లించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. కానీ, శృతి ప్రస్తుతం చదువుతున్న ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులకు పడుతూ చదువు మానేద్దామనుకునే దశకు చేరుకున్నది. ఈ విషయం కొత్తగూడానికి చెందిన సింగరేణి కాలరీస్ పద్మావతి గని మేనేజర్, అధికారులు, ఉద్యోగులకు తెలియడంతో వారు శృతికి ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. వారు రూ.72 వేలు ఆర్థిక సాయం గురువారం శృతికి అందజేసినట్లు అధికారి బీవీ శర్మ తెలిపారు. కాగా, తనకు సాయం అందించిన సింగరేణి అధికారులు, ఉద్యోగులతో పాటుగా మహ్మద్ షబ్బీర్‌కు శృతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గులాబీ జెండా కోసం సమష్టిగా పని చేయాలి

రాయపర్తి, అక్టోబర్ 20 : మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు గులాబీ జెండా కోసం సమష్టిగా పని చేయాలని బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని ఆరెగూడెం, జగన్నాథపల్లి, బంధన్‌పల్లి, ఊకల్ గ్రామాల్లో ఆయన వేర్వేరుగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని బీఆర్ఎస్ గ్రామ కమిటీల సారథ్యంలో గ్రామాల్లోని పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటిని కార్యకర్తలు గడపగడపకూ తిరుగుతూ ప్రచారాలు చేయాలని సూచించారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, తోట సుదర్శన్, వీరన్న, యాకయ్య, కరుణాకర్, ఎల్లయ్య, భూక్యా దీప్లానాయక్, సంపత్ పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులకు సూచనలు చేస్తున్న గోపాల్‌రావు

బియ్యం అందజేస్తున్న
వివేకానందచారిటీ ట్రస్ట్ ప్రతినిధులు

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

రాయపర్తి, అక్టోబర్ 20 : మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ పారిశుధ్య కార్మికుడు కోండ్ర రాములు తండ్రి ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. రా ములు మృతితో పుట్టెడు ధుఖంలో ఉన్న బాధిత కుటుంబాన్ని గ్రామానికి చెందిన వివేకానందాచారిటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని శుక్రవారం కలిసి పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. రాములు కుటుంబానికి చారిటి పక్షాన 50 కేజీల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద చారిటీ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మడిపెద్ది నాగార్జున, ప్రధాన కార్యదర్శి బండి రాజు, ప్రతినిధులు మడిపెద్ది నరేశ్, బండి రఘు, గోగుల అనిల్, నాగరాజు, మెరుగు గణేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

28న మండల సభ

గీసుగొండ,అక్టోబర్ 20 : ఈ నెల 28న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వీరేశం శుక్రవారం తెలిపారు. మండల సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ శాఖల సంబంధించిన రికార్డులతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ చైర్మన్లు హాజరుకావాలన్నారు.

'కాత్యాయని' అలంకరణలో ఐనవోలు భ్రమరాంబికాదేవి



హసన్‌పర్తి : పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

ఐనవోలు, అక్టోంబర్ 20 : ఐనవోలు భ్రమరాంబికాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం భ్రమరాంబికాదేవి 'కాత్యాయని' అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉప ప్రధాన అర్చకుడు రవీందర్, పండితుడు పురుశోత్తమశర్మ, విక్రాంత్ వినయ్‌జోషి ఆధ్వర్యంలో ఉదయం నుంచి శ్రీలలితా ఖడ్గమాలా అష్టోత్తర శతనామార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ముఖ్య అర్చకుడు శ్రీనివాస్‌శర్మ, ఐనవోలు మధుకర్ శర్మ, మధుశర్మ, నరేశ్‌శర్మ, భానుప్రసాద్‌శర్మ, శ్రీనివాస్, దేవేందర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు..

మండల కేంద్రంలో కేజీఎఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. భక్తులకు మహా సరస్వతీ దేవీ అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, సొసైటీ డైరెక్టర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఉప సర్పంచ్ సతీశ్, యూత్ అసోసి యేషన్ నిర్వహకుడు డీసీసీబీ చైర్మన్ శాలువాతో సన్మానించారు. అర్చకులు ఐనవోలు మల్లికార్జున శర్మ, కార్తీక్ శర్మ, యూత్ సభ్యులు సురేశ్, నవీన్, కార్తీక్, రఘు, సంతోష్‌కుమార్, రవితేజ, ప్రసాద్, సంతోష్, పీఎంపీ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

డీసీసీబి చైర్మన్ రవీందర్‌రావును
సన్మానిస్తున్న ఉప సర్పంచ్ సతీశ్

ఐనవోలు: కాత్యాయని అలంకరణలో..

పెద్దమ్మ ఆలయంలో..

హసన్‌పర్తి: హసన్‌పర్తిలోని పెద్దమ్మతల్లి ఆలయంలో సరస్వతీ పూజ, చండీయాగాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, పాపిశెట్టి శ్రీధర్, కే చంద్రమోహన్, సురేందర్‌రెడ్డి, పార్థసారథి, శ్రీకాంత్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.